


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ




సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ గురువారం 27, ఫిబ్రవరి 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-



## త్వరలో లైఫ్ సైన్సెస్ పాలసీ

- ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు
- హెచ్ఐసీసీ బయో ఏషియా 2025 సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు

అక్షర విజేత, హైదరాబాద్:

లైఫ్ సైన్సెస్ పాలసీపై త్వరలోనే క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకుంటామని, దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నామని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. హెచ్ఐసీసీ బయో ఏషియా 2025 సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు బీడియాతో

-మిగతా2లో



## నేడు విజయ్ పార్టీ టీవీకే ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

అక్షర విజేత, హైదరాబాద్:

తమిళ నటుడు దళపతి విజయ్ స్థాపించిన 'తమిళగ వెట్రి కళగం'(టీవీకే) రెండు సంవత్సరాలు పూర్తి అవుతుంది. ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబోతున్నారు. ఈ నేపథ్యంలో నేడు చెన్నైలోని మామల్లపురంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నారు. వచ్చే ఏడాది తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఇతర పార్టీలతో పోత్తులపై, ప్రచార యాత్రలపై

-మిగతా2లో

# ఎస్ఎల్బిసీలో సహాయక చర్యలు వేగవంతం

- అత్యధిక టెక్నాలజీ పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నాం
- విలేకరుల సమావేశంలో మంత్రి ఉత్తమ్, కోమటిరెడ్డి

అక్షర విజేత, అచ్చంపేట

ఎస్ ఎల్ బి సి ప్రమాదంలో సహాయక చర్యలు వేగవంతం,. చేస్తున్నామని అత్యధిక టెక్నాలజీ పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని రాష్ట్ర మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వెల్లడించారు. బుధవారం ఎస్ ఎల్ బి సి క్యాంప్ కార్యాలయం దగ్గర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డిలతో కలిసి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఎస్ ఎల్ బి సి ప్రమాదంలో చిక్కుకున్న వారి ప్రాణాలను రక్షించేందుకు భారతదేశంలోని టన్నెల్ నిష్ణాతులందరినీ రప్పించడం జరిగిందని, వారి సేవలను వినియోగించుకొని సహాయక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. దేశంలోఉన్నఅత్యధిక సదుపాయాలు ఉపయోగించుకుని సహాయక చర్యలు చేపట్టినట్లు టన్నెల్ లో చిక్కుకున్న వారి ప్రాణాలపై ఆశలు వదులుకోలేదని,

-మిగతా2లో





## సినీ నటుడు పోసాని అరెస్ట్ !

అక్షర విజేత, హైదరాబాద్:

సినీ నటుడు పోసాని కృష్ణమురళిని ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. గచ్చిబౌలిలోని మైహోం భుజ అపార్ట్‌మెంట్స్ లో ఉంటున్న పోసానిని ఏపీ రాయచోటి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోసానిని హైదరాబాద్ నుంచి

-మిగతా2లో



## పరమశివుని ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలి

### మహా శివరాత్రి శుభాకాంక్షలు

అక్షర విజేత సిద్ధిపేట

సిద్ధిపేట ఉమా పార్థివ కోటిలింగాల దేవాలయం లో స్వామి కి పట్టు వస్త్రాలు సమర్పించి, స్వామి వారిని దర్శించుకున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.ఈ సందర్భంగా సిద్ధిపేట కోటిలింగాల దేవాలయం లో స్వామి వారినిదర్శించుకున్నారు.

-మిగతా2లో

# వైభవంగా ఏడుపాయల మహాజాతర ప్రారంభం



### ఏడుపాయల్లో వనదుర్గాదేవి అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించిన మంత్రి దామోదర రాజనర్సింహా

అక్షరవిజేత, పాపన్నపేట

ప్రపంచంలోనే అత్యంత ప్రాశస్తం పొంది రెండవ వనదుర్గాదేవి ఆలయంగా గా ప్రఖ్యాతి గాంచిన శ్రీ ఏడుపాయల వన దుర్గాదేవి సన్నిధిలో పవిత్ర మహాశివరాత్రి జాతర ఉత్సవాలు బుధవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రతినిధిగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా హాజరై దుర్గాదేవి అమ్మవారికి పట్టువస్త్రాలును సమర్పించారు. వేద బ్రాహ్మణ పండితులు , ఆలయ

-మిగతా2లో

## ఏడుపాయల్లో భక్తులను అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



వివరాలు 9లో..

## డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను సందర్శించిన కలెక్టర్

పోలింగ్ సామాగ్రి పంపిణీ తీరు పరిశీలన

వివరాలు 7లో..





వివరాలు 9లో..

## జూమ్ స్విమ్మింగ్ పూల్‌లో నీట మునిగి యువకుడి మృతి

## ఆర్‌హెచ్ వైటీఎం 2025 ఘనంగా నిర్వహించిన లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్

వివరాలు 8లో..

# పరమశివుని ఆశీస్సులు పజలందరి పై ఉండాలి



ఆ పరమ శివుని ఆశీస్సులు ప్రజల అందరి పై ఉండాలని ఆకాంక్షించారు.స్వామి వారి దయతో,కెసిఆర్ నాయకత్వం లో ఈ ప్రాంతం లో కాళేశ్వరం జలాలు పరవళ్లు తొక్కుతున్నాయని అన్నారు.ప్రజలందరి పై స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించారు.స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.

# చెన్న కేశవ స్వామినీ దర్శించుకున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



అక్షర విజేత సిద్ధిపేట

సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామం లో పునః ప్రతిష్ట జరిగిన చెన్న కేశవ స్వామి ఆలయం లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పూజలు నిర్వహించారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో రూ 32 లక్షల రూపాయలతో ఆలయ నిర్మాణం అద్భుతం గా జరిగిందని,ఆలయం దినదినాభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా స్వామి దర్శించుకొని పూజలు నిర్వహించారు,ప్రజలందరు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు.ఆలయ అర్చకులు,హరీష్ రావు ని ఆశీర్వదించారు,ఆలయ నిర్వహకులు సన్మానించారు. అనంతరం మహా శివరాత్రి సందర్భంగా గ్రామం లో వెలసియున్న శివాలయం లో స్వామి ని దర్శించుకున్నారు.



# ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు

## రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి సదానంద రెడ్డి, అసెంబ్లీ ఇన్చార్జ్ పెద్దింటి నవీన్ కుమార్

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి



చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి సదానంద రెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే, వికారాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ పెద్దింటి నవీన్ కుమార్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి సదానంద రెడ్డి, వికారాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ పెద్దింటి నవీన్ కుమార్ బీజేపీ నాయకులతో కలిసి చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పెద్దింటి నవీన్ కుమార్ చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డికి పూలమాలవేసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పెద్దింటి నవీన్ కుమార్ మాట్లాడుతూ, భవిష్యత్తులో ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఉన్నారు.



# ఎస్ఎల్బిసీలో సహాయక చర్యలు వేగవంతం

ప్రాణాలతో బయటకు తీసుకురావాలని ఆశతో సహాయక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. టన్నెల్లోని ప్రమాద ప్రదేశంలో 15 ఫీట్ల ఎత్తు 200 మీటర్ల మేర బురద పేరుకుపోయి ఉండడంతో, రెస్క్యూ సిబ్బందికి ఇబ్బందులు ఏర్పడుతున్నందున సహాయక చర్యలు నెమ్మదించాలని తెలిపారు. టన్నెల్ లో ఉన్న నీటిని భారీ పంపులతో బయటికి పంపడం, బురదను తొలగించడం, ద్వారా డిబిఎం ముందుభాగం చెరుకోనున్నట్లు తెలిపారు. డిబిఎం చివరి భాగాలను గ్యాస్ కట్టర్లతో ప్లాస్మా కట్టర్లతో తొలగించనున్నట్లు వివరించారు. ఈ సహాయక చర్యల్లో దేశంలోని మైనింగ్ రెస్క్యూ సిబ్బంది, ఇండియా బోర్డర్స్ ఆర్గనైజేషన్ సేవలను వినియోగించుకుంటున్నట్లు తెలిపారు. ప్రమాదం లోపల చిక్కుకున్న ఎనిమిది మందిని రక్షించేందుకు నిరంతరం చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై రెస్క్యూ టీంలు దృష్టి సారించాయని, సహాయక చర్యల్లో ఎక్కడ రాజీ పడకుండా రాష్ట్ర ప్రభుత్వం రెస్క్యూ టీం లకు వెసులుబాటు కలిపించిందన్నారు. ఆర్మీ నేవీ ఎన్డీఆర్ఎఫ్ ఎస్ డి ఆర్ ఎఫ్ ర్యాట్ మైనర్ సేవలను వినియోగించుకొని పూర్తి ప్రణాళికతో రెండు రోజుల్లో సహాయక చర్యలను వేగవంతం చేస్తున్నట్లు వివరించారు. ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులను సురక్షితంగా బయట పడేసేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం గడిచిన ఐదు రోజులుగా సర్వశక్తులు ఒడ్డి పోరాడుతుందని, అన్ని వ్యవస్థలను ఇక్కడే కేంద్రకరింపచేసి పనిచేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇండియన్ మెరైన్ కమాండో ఫోర్స్ (మార్కోస్ టీం)బలగాలు కుడా రంగంలోకి దిగాయని ఆయన తెలిపారు. తద్వారా సానుకూలంగా పరిణామాలు మారవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రమాద ప్రదేశంలో నిరంతరం పనులను పర్యవేక్షిస్తున్న జిల్లా యంత్రాంగాన్ని కలెక్టర్ ను ఎస్పీని మంత్రి అభినందించారు.

# త్వరలో లైఫ్ సైన్సెస్ పాలసీ

మాట్లాడారు. ఈ యూనివర్సిటీని ఎక్కడ ఏర్పాటు చేయాలనే అంశంపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామన్నారు. ఇప్పుడున్న విద్యా వ్యవస్థలోని లోపాల వల్ల పట్టాతో బయటకు వచ్చే విద్యార్థులకు పరిశ్రమల అవసరాలకు తగినట్లుగా నైపుణ్యం ఉండటం లేదన్నారు.ఈ గ్యాప్‌ను ఫిల్ చేయడమే మా లక్ష్యమని చెప్పారు. అందుకే పరిశ్రమల భాగస్వామ్యంతో స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. ఫార్మా రంగంలో తెలంగాణలో పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారని పేర్కొన్నారు. కాలుష్యం లేకుండా వీటిని టైర్ 2, టైర్ 2 నగరాలు, పట్టణాల్లో ఏర్పాటు చేస్తామన్నారు. వికారాబాద్, జహీరాబాద్‌లో ఇప్పటికే స్థలాలను గుర్తించినట్లు వెల్లడించారు.లగచర్లలో ఫార్మా పరిశ్రమల కాకుండా పర్యవరణహిత పరిశ్రమలను ఏర్పాటు చేస్తామని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారన్నారు. మా ప్రభుత్వం ప్రజలు తెలిపే నిరసన, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటుందని ప్రకటించారు.తెలంగాణలో యూఎస్ దిగ్గజ కంపెని ఆమ్జెన్, మరికొన్ని దిగ్గజ సంస్థలు రూ.5వేల కోట్లు పెట్టు-బడి పెట్టేందుకు ముందుకు రావడం సంతోషకరమన్నారు.

# నేడు విజయ్ పార్టీ టీవీకే ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విజయ్ కీలకమైన ప్రకటన చేస్తారని సమాచారం. పార్టీ అధ్యక్షుడు నటుడు విజయ్ సహా రాజకీయ వ్యూహకర్త, టీవీకే పార్టీ సలహాదారుడు ప్రశాంత్ కిషోర్ తో పాటు టీవీకే ఇతర ముఖ్య నేతలు ఈ సభకు హాజరుకానున్నారు. పార్టీ నేతలు, పార్టీలో పలు విభాగాలకు సంబంధించిన కీలక నేతలు,కార్యకర్తలను మాత్రమే ఆహ్వానం అందించారు. అలాగే ఈ సభకు దాదాపుగా మూడు వేలమంది కార్యకర్తలు హాజరయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది.

# సినీ నటుడు పోసాని అరెస్ట్ !

అనంతపురం తరలించనున్నారు పోలీసులు.చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేశ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను అరెస్ట్ చేసినట్టు సమాచారం. క్రైమ్ నంబర్ 65/2025 అండర్ సెక్షన్ 196, 353(2),111 రెడ్ విత్ 3(5) బీఎన్ఎస్ యాక్ట్ 2033 నాన్ బెయిలబుల్ కింద నోటీసు జారీ చేసిన అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీసులుతనను అరెస్ట్ చేయడానికి వచ్చిన పోలీసులతో పోసాని వాగ్వాదం చేశారు నోటీసులు ఇవ్వకుండా ఎలా అరెస్ట్ చేస్తారంటూ ప్రశ్నించారు పోసాని . ఆరోగ్యం బాగోలేదని పోసాని చెప్పినా అరెస్ట్ చేస్తున్నామని తమకు సహకరించాలని పోలీసులు పేర్కొన్నారు. అనంతరం ఆయనను కారులో ఏపీకి తీసుకొని వెళ్లారు.

# వైభవంగా ఏడుపాయల మహాజాతర ప్రారంభం



అధ్యక్షులు గోవింద నాయక్ తదితరులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి దామోదర్ ఏడుపాయల జాతర ఉత్సవాలను ప్రారంభించారు. మంజీరా నదీ పాయల మధ్యలో ఏర్పాటు చేసిన శివుడు, లింగం, గోవుల భారీ సెట్టింగ్ ను మంత్రి దామోదర్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి జాతరకు శ్రీకారం చుట్టారు.పూజల అనంతరం ఆలయ అర్చకులు అమ్మవారి హారతులు అందజేసి అమ్మవారి అనుగ్రహ ఆశీస్సులను మంత్రి దామోదర్ కు అందించారు. వేద బ్రాహ్మణ పండితులు అందజేసిన తీర్థప్రసాదాలను వారు స్వీకరించారు .ఆలయంలో ఆలయ మర్యాదలతో ఆలయ అర్చకులు అమ్మవారి అనుగ్రహాన్ని అందజేశారు.

ఏడుపాయల ఈఓ చంద్రశేఖర్ మంత్రి దామోదర్ కు శాలువా కప్పి,పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని మొక్కుకున్నట్లు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఉచిత ఆర్టీసీ బస్సు ను మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు.

అర్చకులు ప్రత్యేక పూజల మధ్య మంగళ వాయిద్యాలు, వేదమంత్రోచ్ఛారణల మధ్య దుర్గాదేవి అమ్మవారికి మంత్రి దామోదర్ రాజనర్సింహ పట్టు వస్త్రాలను సమర్పించారు .దుర్గా దేవి అమ్మవారి కి కుంకుమార్చన ప్రత్యేక విశేష పూజలు నిర్వహించారు .ఏడుపాయల కు విచ్చేసిన మంత్రి దామోదర్ కు, ఆలయ ఈఓ చంద్రశేఖర్,జాతర చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ కృష్ణ, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో బాజా భజంత్రీల మధ్య ఘన స్వాగతం పలికారు. దుర్గాదేవి అమ్మవారిని మంత్రి దామోదర్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, పిసిసి నాయకులు ఆవుల రాజిరెడ్డి, చౌదరి సుప్రభాత రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు పి ప్రభాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ






# తిమ్మారెడ్డి పల్లిలో సీసీ రోడ్ల నిర్మాణం

- 20 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్ల నిర్మాణం
- కాంగ్రెస్ ప్రభుత్వ సహకారం మరువలేనిది
- కరుడుగట్టిన కాంగ్రెస్ వాదిని
- ఎమ్మెల్యే కాలె యాదయ్య, కంటెస్టెడ్ ఎమ్మెల్యే పామేన భీమ్ భరత్ సహకారం మరువలేనిది
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య ప్రత్యేక చొరవ
- తిమ్మారెడ్డిపల్లి గ్రామ ప్రజలకు, నవాబ్ పేట్ మండల ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు
- శివుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలి
- నవాబ్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో 20 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్ల నిర్మాణ పనులను పూర్తి చేశామని కాంగ్రెస్ పార్టీ నవాబ్ పేట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ నవాబ్ పెట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి తిమ్మారెడ్డి పల్లి గ్రామంలోని వారి నివాసంలో అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ, సీసీ రోడ్ల నిర్మాణంలో కాంగ్రెస్ ప్రభుత్వ సహకారం మరువలేనిదని కొనియాడారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, కంటెస్టెడ్ ఎమ్మెల్యే పామేన భీమ్ భరత్ సహకారంతో, కాంగ్రెస్ పార్టీ నవాబ్ పెట్ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య చొరవతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను పూర్తి చేశామని అన్నారు. గ్రామంలో చర్చి నుండి పల్లె ప్రకృతి వనం వరకు, గ్రామం నుండి నంబి గురుస్వామి మఠం వరకు 20 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేశామని అన్నారు. 20 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను చేపడుతున్నామని అన్నారు. మండల ప్రజలందరూ కాంగ్రెస్ ప్రభుత్వానికి సానుకూలంగా ఉన్నారని తెలిపారు. గత కేసీఆర్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో చేయలేని పనులను సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొన్ని రోజుల్లోనే ప్రజలకు కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసిందని, రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ చేసిందని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 500 వరకు గ్యాస్ సబ్సిడీ, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 10 లక్షల వరకు ఉచిత వైద్యం ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ ఫలాలను ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందించిందని అన్నారు.

**కరుడుగట్టిన కాంగ్రెస్ వాదిని**

నేను కరుడుగట్టిన కాంగ్రెస్ వాదినని, నాకు ఓటు హక్కు వచ్చినప్పటి నుండి కాంగ్రెస్ పార్టీ లోనే ఉన్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం శాయశక్తుల కృషి చేస్తూ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేశానని అన్నారు. తిమ్మారెడ్డి గ్రామ ప్రజలకు, నవాబ్ పెట్ మండల ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలుమహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని తిమ్మారెడ్డి గ్రామ ప్రజలకు, నవాబ్ పేట్ మండల ప్రజలకు నవాబ్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ మహా శివుని ఆశీస్సులతో తిమ్మారెడ్డి పల్లి గ్రామ ప్రజలు, నవాబ్ పేట్ మండల ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని అన్నారు.

## కోటగుళ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఓఎస్డి కిషన్, డి.ఎస్.పి సంపత్ రావు సీఐ నరేష్ కుమార్ గణపురం ఎస్ఐ అశోక్





**అక్షర విజేత, గణపురం:**



కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళకు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి పోటెత్తారు. తెల్లవారుజామున గణపతి పూజ, అఖండ దీపారాధన తోరణ బంధనం కార్యక్రమాన్ని అర్చకులు గంగాధర్, నాగరాజు, శంకర్ లు నిర్వహించారు. అనంతరం నందీశ్వరునికి, గణపేశ్వరునికి రుద్రాభిషేకాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి ఓఎస్ డి బోనాల కిషన్ దంపతులు , డి.ఎస్.పి సంపత్ రావు దంపతులు భూపాలపల్లి సీఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ గణపురం ఎస్ఐ రేఖ అశోక్ దంపతులు అభిషేకంలో పాల్గొన్నారు. శివరాత్రి జాగరణ సందర్భంగా కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు.



## శివాలయంలో కల్యాణోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**అక్షర విజేత సిద్దిపేట**



సిద్దిపేట రూరల్ మండలం వెంకటాపూర్ గ్రామం లో మహా శివరాత్రి పర్వదినం సందర్బంగా శివాలయం లో జరిగిన కల్యానోత్సవం లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారు పాల్గొన్నారు.

## ఎలక్షన్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి



**అక్షర విజేత సిద్దిపేట**

మెదక్-కరీంనగర్-నిజామాబాద్- ఆదిలాబాద్ పట్టబద్రుల మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రక్రియలో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం లో జరిగిన ఎలక్షన్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లాలోని పోలింగ్ స్టేషన్ లా వారీగా సెక్టార్, ప్రీసెండింగ్, అదనపు ప్రీసెండింగ్ అధికారులు మీకు అంజేసిన పోలింగ్ మెటీరియల్ ను క్షుణ్ణంగా చెక్ చేసుకోవాలి.ఎలాంటి సమస్యలు వచ్చిన ఇక్కడే మాస్టర్ ట్రైనర్ లని అడిగి నివృత్తి చేసుకోవాలి. ఎలక్షణ్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకార%శీ% ఈ ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఆర్డిఓ లు సదానందం, చంద్రకళ, ఆయా మండల తాసిల్దారులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సలంద్రి గ్రామం లో శివాలయం ను దర్శించుకున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



**అక్షర విజేత సిద్దిపేట**

చిన్నకోడూరు మండలం సలంద్రి గ్రామం లో వెలసియున్న శ్రీ శివాలయం లో స్వామి వారిని దర్శించుకున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గత ప్రభుత్వం లో ఆలయ అభివృద్ధి కి రూ. 50 లక్షలు మంజూరు చేసామని త్వరలోనే పనులు ప్రారంభం చేసెల కృషి చేస్తానన్నారు. ఆలయం దిన దినాభివృద్ధి జరగాలని, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రార్దించారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**



నగరంలోని కోటగల్లికి చెందినటువంటి గుమ్మడి శ్రీనివాస్ రెడ్డి ఈ నెల 15న కారు డ్రైవింగ్ పై నిజామాబాద్ నుండి కుంభమేళకు వెళ్లి తిరిగి ఈ నెల 17న రాత్రి సమయంలో కుంభమేళ నుంచి నిజామాబాద్ రావడం జరిగింది. నిజామాబాద్ తిరిగి వచ్చినప్పటి నుండి మరల వాళ్ళ ఇంటికి వెళ్ళలేదు. ఇతని ఆచూకీ గురించి కుటుంబ బంధువులు చుట్టుపక్కల, బంధువులలో ఇండల్లో వెతికిన గాని ఇతని సమాచారం తెలియలేదు. ఇట్టి విషయంలో ఈ నెల 24న దరఖాస్తు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేయడం జరిగింది. కేసు దర్యాప్తు భాగంగా విచారిస్తుండగా మంగళవారం రోజు నవీపేట గాంధీనగర్ గ్రామా శివారులో ఒక గుర్తు తెలియని శవం ఉన్నదని సమాచారం మేరకు శ్రీనివాస్ బంధువులకు ఇట్టి మృతదేహాన్ని చూపించగా అది శ్రీనివాస్ రెడ్డి మృతదేహంగా గుర్తించడం జరిగింది. అయితే ఇతను గత నాలుగు ఐదు రోజుల నుంచి గాంధీనగర్ గ్రామంలో బట్టలు లేకుండా పిచ్చివాడిలా తిరుగుతూ కనిపించినట్టు గ్రామస్తుల ద్వారా తెలిసింది. అయితే ఇతనికి మద్యం, కల్లు తాగడం అదేవిధంగా కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నట్టు ఇతని ఇబ్బందుల ద్వారా తెలిసింది. ఇట్టి విషయంలో అతని భార్య లక్ష్మి దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించారు.

# సిద్దిపేట వెంకన్న స్వర్ణోత్సవ వైభవం వెల్లి విరియాలి

- స్వర్ణోత్సవ వార్షిక బ్రహ్మోత్సవాలకు చిన్న జీయర్ స్వామి కి ఆహ్వానం
- సమన్వయం తో ఉత్సవాలను నిర్వహించాలి
- స్వర్ణోత్సవ వేడుకలకు లక్ష రూపాయల విరాళం ప్రకటించిన హరీష్ రావు
- సిద్దిపేట వెంకటేశ్వర స్వామి దేవాలయ స్వర్ణోత్సవ వార్షిక
- బ్రహ్మోత్సవాల పై సమీక్ష నిర్వహించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

అక్షర విజేత సిద్ధిపేట

సిద్ధిపేట వెంకటేశ్వర స్వామి దేవాలయం 50 ఏళ్లు పూర్తయితున్న సందర్భంగా స్వర్ణోత్సవ వార్షిక బ్రహ్మోత్సవాలు వేడుకగా నిర్వహించాలాని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్ధిపేట వెంకటేశ్వర స్వామి దేవాలయం లో స్వర్ణోత్సవ బ్రహ్మోత్సవాల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు ఈ ఆలయం ఎంతో ప్రాచస్యం కలిగిఉందని అంతే గౌరవం ఉండేల బ్రహ్మోత్సవాలు నిర్వహించాలాన్నారు. 1971 లో పెద్ద జీయర్ స్వామి వారి కరకములచే ప్రతిష్ట జరిగిందని, అదేవిదంగా 1991లో చిన్న జీయర్ స్వామి స్వహస్తాలచే ఆలయ గోపుర ప్రతిష్ట కార్యక్రమం జరిగిందన్నారు. ఇప్పుడు కూడా అర్ధశాతబ్దపు ఉత్సవాలు చిన్న జీయర్ స్వామి వారి చె జరగడం మన అదృష్టం ఇందులో భాగస్వామ్యం కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ వేడుకలు ఘనంగా అగంగరంగా వైభవం గా నిర్వహించాలని చెప్పారు.. అందుకు అందరు సమన్వయం తో రాజకీయాలకు అతీతంగా జరిపించాలన్నారు. నాడు ఆలయ నిర్మాణం లో భాగస్వామ్యం అయిన కొమ్మవెంకటేశం, జిల్లా వెంకటేశం, సోహన్ లాల్, పబ్బ చంద్రయ్య ఉన్నారు వారి కుటుంబాలను, అదేవిదంగా 50 ఏళ్ల పాటు ఇందులో భాగస్వామ్యం అయిన ప్రతి ఒక్కరిని సన్మానం చేసుకోవాలన్నారు. 5 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమం లో అందరూ భాగస్వామ్యం అయి బాధ్యతలు తీసుకోని చేయాలని చెప్పారు. చిన్న జీయర్ స్వామి పర్యవేక్షణ మే 21 వ తేదీన కళ్యానోత్సవమ్, 22 వ తేదీన మహా కుంభాభిషేకం జరుగుతుందన్నారు. ఈ స్వర్ణోత్సవ బ్రహ్మోత్సవాలకు తన వంతు సహాయంగా రూ. లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. ఇలా అందరూ ముందుకు వచ్చి బృహత్కార్యం లో పాలు పంచుకోవాలన్నారు.






## ఘనంగా మహాశివరాత్రి వేడుకలు




అక్షరవిజేత,గాంధారి:

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం వేడుకలను గాంధారి మండల ప్రజలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని భోగేశ్వరాలయం తోపాటు మండలంలోని అన్ని శైవ క్షేత్రాలు భక్తులతో కిటికీటలాడాయి ఉదయం నుండి భక్తులు ఆలయాల చేరుకొని బోలా శంకరుని పంచామృతాలతో అభిషేకాలు చేశారు అంతేకాకుండా శివరామ స్వరములతో ఆలయాలని మార్మోగాయి మార్మోగాయి. గాంధారిలోని భోగేశ్వరాలయమ్ లోని స్వామి వారికి గాంధారికి చెందిన విష్ణువర్ధన్ సుమారు నాలుగు లక్షల విలువ గల కిలోల వెండి నాగ భరణం.. బంగారు హారం అమ్మవారికి వితరణ చేయడం జరిగింది. కార్యక్రమంలో ఆలయ పూజారి జంగం సంతోష్, మాజీ సర్పంచ్ సంజీవ్, శివసేవ సమితి సభ్యులు, వెంకటేశం శివ, బాలకృష్ణ శివ, రవి, జాను, ప్రభు, సురేష్ ,శ్రీను, తదితరులు పాల్గొన్నారు

# హరహర మహాదేవ...శంభో శంకర



## దుర్గాదేవి...శివ నామస్మరణలతో మార్మోగిన ఏడుపాయల
## మంజీరలోభక్తుల పుణ్యస్నానాలు
## జాగారాలు...ఉపవాస్య దీక్షలు







అక్షరవిజేత,పాపన్నపేట

జగజ్జనని శ్రీ ఏడుపాయల వన దుర్గాదేవికి-మంజీరలో శివునికి భక్తజనం నీరాజనాలు పలికారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా హరహర మహాదేవ- శంభోశంకర-వన దుర్గాయనమః భక్తుల నామస్మరణలతో ఏడుపాయల మార్మోగింది.

దుర్గాదేవి అమ్మవారి ఆలయం ముందు మంజీర నదిలో శివుడి విగ్రహం ప్రత్యేక ఆకర్షణ సంతరించుకుంది. తెలంగాణ రాష్ట్రంలో నే అత్యంత ప్రసిద్ధి చెందిన శ్రీ ఏడుపాయల వనదుర్గాదేవి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఏడుపాయల జాతర మహోత్సవాలు అత్యంత ఘనంగా కన్నుల పండువగా ప్రారంభమయ్యాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినిధిగా మంత్రి దామోదర్ రాజనర్సింహ, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ లు హాజరై అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. మంత్రి దామోదర్ ఏడుపాయల జాతర ఉత్సవాలను ప్రారంభించారు. బుధవారం ఉదయం దుర్గాదేవి ఆలయంలో మంగళ వాయిద్యం అమ్మవారికి అభిషేకం సుప్రభాత సేవ విశేష పూజలు నిర్వహించి ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. ఆలయ గర్భాలయంలో అర్చకులు ఆర్ శంకర్ శర్మ,పార్థీవ శర్మ,రాజేష్,రాజశేఖర్,మురళీధర్, రాము శర్మ,పవన్ లు ఉదయం అభిషేకం తదితర పూజలు నిర్వహించి, పట్టు వస్త్రాలను దుర్గా దేవి అమ్మవారికి వివిధ రకాల పూలతో అత్యంత సుందరంగా అలంకరించారు. దుర్గా మాత అమ్మవారికి బంగారు కిరీటం మెడలో వజ్ర వైదూర్య లతో తయారుచేసిన ముత్యాల హారం ఇతరత్రా నగలు అమ్మవారికి ధరించారు. గర్భాలయంలో దుర్గా మాత అమ్మవారు బంగారు హారాలతో దగదగలాడుతూ కోటి కాంతుల మధ్య అమ్మవారు భక్త జనావళికి దర్శనమిచ్చారు. అమ్మవారికి భక్తుల కుంకుమార్చన తదితర విశేష పూజలు, ఆలయ పూజారులు, వేద బ్రాహ్మణులు పండితుల ఘోషలతో ఆలయ పరిసర ప్రాంతాలు భక్తి పారవశ్యంతో దద్దరిల్లాయి. వనదుర్గాదేవి ఆలయ గర్భాలయం, ప్రధాన ఆలయం,మండపాన్ని,ధ్వజస్థంభాన్ని వివిధ రకాల రంగు రంగుల పూలతో శోభాయమానంగా అలంకరించారు. ఏడుపాయలకు రాష్ట్ర నలుమూలల నుండే కాక పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్, తదితర రాష్ట్రాల నుండి భక్తులు వివిధ వాహనాల్లో భారీ ఎత్తున తరలివచ్చారు. రెండు మూడు రోజులపాటు భక్తులు ఉండేందుకు వీలుగా తట్ట బుట్ట వంట సామాగ్రి మేకలు, గొర్రెలు, కోళ్ళతో తరలివచ్చారు. ఏడుపాయల ప్రాంతంలో బండరాళ్ళ మధ్య చెట్లకింద విశాలమైన స్థలాల్లో టెంట్లు వేసుకుని గుడారాలు ఏర్పాటు చేసుకున్నారు.

గుడారాల తో ఏడుపాయల ప్రాంతమంతా ఇప్పుడు జనారణ్యం చే మహానగరంగా తలపిస్తుంది. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు ఏడుపాయలకు చేరుకొని మంజీరా నదీ పాయల్లో చెక్ డ్యాములు,షవర్ బాత్ స్నానఘట్టాల వద్ద పుణ్య స్నానాలను ఆచరించారు. భక్తులు భక్తిప్రపత్తులతో ఉపవాస దీక్షలు చేపట్టి, దుర్గాదేవి అమ్మవారి ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. భక్తులకు త్రాగు నీరుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. జాతరలో భక్తులను అలరించేందుకు బేబీ డాన్స్ సర్కస్ లు లు తదితర ఛాయాచిత్ర ప్రదర్శనలు ఏర్పాటయ్యాయి. జాతరలో పోలీసులు భారీ బందోబస్తు తో శాంతి భద్రతలను పరిరక్షిస్తున్నారు. రెవెన్యూ,వైద్య-ఆరోగ్యం, పంచాయతీ రాజ్, ఇరిగేషన్,ఆర్ డబ్ల్యూ ఎస్,విద్యుత్, అటవీశాఖ, అగ్నిమాపక, ఆబ్కారీ, ఫుడ్ సేఫ్టీ, డిపిఓ ఆధ్వర్యంలో శానిటేషన్ సిబ్బంది, జిల్లా అడిషనల్ డియం అండ్ హెచ్ ఓ అనిల ఆధ్వర్యంలో మెడికల్ ఆఫీసర్స్ ప్రదీప్ రావు హరిప్రసాద్, చందర్ ల అధ్యక్షతన 270 మంది పారా మెడికల్ సిబ్బంది తో జాతరలో వైద్య సేవలు అందిస్తున్నారు. తదితర శాఖలు ఏడుపాయల జాతరలో క్యాంపు లు ఏర్పాటు చేసుకొని భక్తులకు సేవలు అందిస్తున్నారు.

కలెక్టర్ ఆధ్వర్యంలో ఆర్డీవో రమాదేవి, తహశీల్దార్ సతీష్ కుమార్, రెవెన్యూ ఇన్స్ పెక్టర్ లు శ్రీనివాస్,శరత్ రెవెన్యూ సిబ్బంది తో జాతరలో నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. జాతరకు పెద్ద సంఖ్యలో తరలివస్తుండగా,ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, పర్యవేక్షణలో డిఎస్పీ ప్రసన్న కుమార్ ల ఆధ్వర్యంలో వెయ్యి మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నారు. సీసీ కెమెరాలతో అనుక్షణం పరిశీలిస్తున్నారు. జాతరలో తినుబండారాలు స్వీట్ షాపులు హోటల్లు కిరాణం బొమ్మల షాపులు ,బ్యాంగిల్ స్టోర్, కూల్ డ్రింక్ షాప్ లు పెద్ద ఎత్తున వెలిశాయి.



# రామకోటి సంస్థ ఆధ్వర్యంలో శివరాత్రి అభిషేకాలు

ఘనంగా నిర్వహించిన రామకోటి రామరాజు దంపతులు



**అక్షర విజేత గజ్వేల్ :**

శివరాత్రి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ ఆధ్వర్యంలో అద్దాల మందిరం మహాశివునికి పంచామృత అభిషేకలు సంస్థ వ్యస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు దంపతులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ భక్తులకు శివనామ స్మరణతో ఉపవాస దీక్షలతో మహాశివుణ్ణి భక్తితో వేడుకుంటారన్నారు. శివుని అజ్ఞ లేనిదే చీమైనా కుట్టదన్నారు. ప్రతి ఒక్కరూ ఓం నమఃశివాయ పంచాక్షరీ మంత్రాన్ని పటించాలన్నారు. శివనామ స్మరణతో ప్రాంగణం మారుమ్రోగింది.

# శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ధన్ పాల్





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

మహాశివరాత్రి పురస్కరించుకొని మల్లారంలోని లింగేశ్వర ఆశ్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే నగరంలోని శంభుని గుడిని, నగరేశ్వర ఆలయంను ఇందూరు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ దర్శించుకున్నారు.





# తుక్కుగూడ మున్సిపాలిటీలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు






**అక్షర విజేత మహేశ్వరం**

విద్యార్థులకు స్కాలర్షిప్ చెక్కులు అందజేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్,తో పాటు మున్సిపాలిటీ అధ్యక్షురాలు బరిగెల హేమలత రాజు గౌడ్, అందజేశారు.. మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీబిజెపి అధ్యక్షురాలు బరిగెల హేమలత రాజు గౌడ్,ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్, హాజరై జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ పేరిట గత సంవత్సరం తుక్కుగూడ మున్సిపాలిటీ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో అగ్రస్థానం పొందినటువంటి విద్యార్థిని విద్యార్థులకు,మహేశ్వరం నియోజకవర్గం కన్వీనర్ ఎల్మిటి దేవేందర్ రెడ్డి, మరియు కౌన్సిలర్స్ శివకుమార్, రాజమోని రాజు, జపాల సుధాకర్, ఆంజనేయులు,దేవేందర్,రాకేష్ గౌడ్,తో కలిసి స్కాలర్షిప్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ మహాశివరాత్రి శు భాకాంక్షలు తెలియజేశారు.

# పిఎంజి యువసేన సభ్యుల ఆధ్వర్యంలో పబ్బ మహేష్ గుప్తా 46వ జన్మదిన వేడుకలు!!





**అక్షర విజేత ,శివంపేట.**

శివంపేట మండల ఆపద్బాంధవుడు ,సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా 46వజన్మదినం సందర్భంగా పీఎంజి యువసేన సభ్యులు ఉసిరిక పల్లి కృష్ణారావు, శ్రీనివాస్ గౌడ్, మరియు పీఎంజి యువసేన సభ్యులు బేతాన్ని అనాధ ఆశ్రమంలో నిత్యవసర సరుకులు మరియు పండ్ల పంపిణీ చేశారు. అనంతరం పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు మాట్లాడుతూ ఆ భగవంతుని దయవల్ల నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఫ్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, స్థానిక ఉప సర్పంచ్ రాజీపేట పద్మా వెంకటేశ్వర్ ముదిరాజ్, మరియు మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపిటిసిలు జిల్లా బిఆర్ఎస్ నాయకులు మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు భారీ ఎత్తున శాలువాలతో సన్మానించి పబ్బమహేష్ గుప్తకు 46వజన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.

# మల్లికార్జున స్వామికి ఘనంగా ఎడ్లబండ్ల ఊరేగింపు

## నరసన్నపేట నుండి మల్లన్న గుడికి ఎడ్లబండ్ల ఊరేగింపు యాదవ సంఘం ఆధ్వర్యంలో శివరాత్రి ఉత్సవాలు



**అక్షర విజేత గజ్వేల్ :**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం నరసన్నపేట చేబర్తి గ్రామాల మధ్య వెలసిన మల్లికార్జున స్వామి దేవాలయం వద్ద శివరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.బుధవారం నరసన్నపేట గ్రామం నుండి ఎడ్లబండ్ల తో గ్రామస్తులు ఊరేగింపుగా బయలుదేరి మల్లికార్జున స్వామి దేవాలయం చుట్టూ ఎడ్లబండ్ల ఊరేగింపు నిర్వహించారు.అలాగే చేబర్తి ,ఎర్రవల్లి, అంగడి కృష్ణాపూర్, గణేష్ పల్లి, తో పాటు చుట్టూ ఉన్న గ్రామస్తులు ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు, జీపులు, తదితర వాహనాలతో మల్లికార్జున స్వామికి ఊరేగింపు నిర్వహించారు.యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శివరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. మల్లన్న స్వామిని దర్శించుకుంటే కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం ఈ సందర్భంగా తాజా మాజీ జెడ్పిటిసి ఎమ్మరి మంగమ్మ రామచంద్రం, నరసన్నపేట తాజా మాజీ సర్పంచ్ మాధవి రాజిరెడ్డి మాట్లాడుతూ మల్లికార్జున స్వామి కరుణాకటాక్షాలతో అందరూ బాగుండాలని శివరాత్రి సందర్భంగా మల్లన్న స్వామి దేవాలయం వద్ద శివరాత్రి వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయని అన్నారు. ఇరు

గ్రామాల ప్రజలు బండ్ల ఊరేగింపు ను చూడటానికి అధిక సంఖ్యలో పాల్గొన్నరాని అన్నారు.మల్లన్న స్వామిని దర్శించుకుని స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని కోరారు.మల్లన్న స్వామి ఆశీస్సులు భక్తులకు ఉంటాయని అన్నారు.

# ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**అక్షర విజేత, ఏర్గట్ల :**

మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. నమ పార్వతి పతయే హరహారశంభో అంటు భక్తి పారవశ్యంతో భక్తుల పూజలతో మార్మోగాయి. అందంగా ముస్తాబై శివాలయాలు విద్యుద్దీపాలతో, భక్తుల పాటలతో సందడిగా మారాయి.అత్యంత భక్తశ్రద్ధలతో శంభో శంకర అంటు దూప, దీపాలతో, పుష్పాలంకరణతో, అభిషేకాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల జాగరణ, భజనల కోసం నిర్వహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. యజ్ఞ, యాగాదులు నిర్వహించి పరమేశ్వర భక్తిలో లీనమయ్యారు. పూజల అనంతరం పప్పు,బెల్లం, ప్రసాదాలు పంచారు. చల్లగా చూడమని ఆ ఆదిదేవుడిని వేసుకుంటూ పూజలు నిర్వహించారు.



# రంగాయ్ పల్లి గ్రామాల వద్ద కాలువలోకి నీళ్ళు వదలిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



**అక్షర విజేత సిద్ధిపేట**

హరీష్ రావు మాట్లాడుతూ కాళేశ్వరం కూలిందని ప్రచారం చేస్తున్న మూరు?లకు గలగలా పొలాల్లో పారుతున్న నీరే సాక్ష్యం ఇప్పటికైనా కళ్లు తెరవాలని కోరుతున్నా. హైద్రాబాద్ లోనో లేక గాంధీ భవన్ లోనో కూర్చొని మాట్లాడటం కాదు, పల్లెల్లో కి వచ్చి గోదావరి జలాలను చూసి మేల్కోవాలి. బంగారం లాంటి పంటలు పండుతున్నాయి. సిద్ధిపేట, యాదాద్రి, మెదక్ సహా తెలంగాణకు కాళేశ్వరం వర ప్రదాయిని. కాళేశ్వరమే లేకుంటే పంటలు పండేవి కావు, బోరు బావుల్లో చుక్క నీరు ఉండేవి కావు. బంగారం లాంటి పంటలు పండుతున్నాయంటే కాళేశ్వరం వల్ల, కేసీఆర్ కృషి వల్లే అది సాధ్యమైంది.

రంగనాయక్ సాగర్, కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్, అనంత గిరి ఇవన్నీ కాళేశ్వరంలో భాగం కావా కాళేశ్వరం కూలిందని దొంగ మాటలు ఎలా చెబుతున్నారు. 14 నెలల కాంగ్రెస్ పాలనలో నాలుగు ప్రాజెక్టులు కుప్ప కూలాయి. ఖమ్మం జిల్లాలో పెద్ద వాగు, నల్లగొండ జిల్లాలో సుంకిశాల, పాలమూరు లో వట్టెం పంప్ హౌజ్ ,గాక సోమవారం రోజు ఎస్ ఎల్ బీ సీ అంత పెద్ద కాళేశ్వరంలో ఒక్క పిల్లర్ కుంగితే రాజకీయం చేసారు. ఇప్పటికైనా బాగు చేయండి, పొలాలకు సాగు నీరు ఇవ్వండి. మూసీకి, గండిపేటకు మల్లన్న సాగర్ నుంచి నీళ్లు ఇస్తా అంటున్నావు. ఆ నీళ్లు గోదావరి నీళ్లు కాదా, కాళేశ్వరం నీళ్లు కావా. దోకేబాజ్ మాటలు ఇకనైనా బందు చేయి రేవంత్ రెడ్డి కాళేశ్వరంలో ఒక్క పిల్లర్ కుంగితే బీఆర్ఎస్ తప్పు చేసింది అన్నవు మీ పాలనలో నాలుగు కుప్ప కూలినయి కదా. ఇదైతే దేవుని మహత్యం అట, ప్రకృతి వైపరీత్యం అట మీకో నీతి, మాకో నీతా. ఒక్క పిల్లర్ కుంగితే లొల్లి పెట్టారు, మీయిఅయితే మొత్తం కుప్ప కూలినయి. కాళేశ్వరం దండగ కాదు, పండుగ అని రైతులందరు చెబుతారు. పొలాల మధ్య నిలబడి మాట్లాడుతున్నా, ఈ నీళ్లన్నీ కాళేశ్వరం వల్లే సాధ్యమైంది. కేసీఆర్ వల్లే సాధ్యమైంది. అంతకుముందు కరెంట్ లేదు, నీళ్లు లేదు, రెండు పంటలు పండుతున్నాయి అంటే కాళేశ్వరం వల్లే ఇప్పటికైనా మరమ్మతులు చేసి చిట్ట చివరి భూములకుకూడా నీళ్లు ఇవ్వాలని కోరుతున్నా.



## తిగుల్ లో ఘనంగాఎడ్ల ఊరేగింపు



**అక్షర విజేత గజ్వేల్:**

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా జగదేవపూర్ మండల పరిధిలోని తిగుల్ గ్రామంలో పార్వతి పరమేశ్వర ఆలయంలో బుధవారం భక్తులు అమ్మ వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అలాగే శివలింగంకు పాలాభిషేకం చేశారు . సాయంత్రం ఎడ్ల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఎడ్ల ఊరేగింపుతో అమ్మవారి కల్యాణోత్సవం కోసం చేనేత చీరను అందించారు. గురువారం అమ్మవారి కల్యాణోత్సవం, అగ్ని గుండాలు ఉంటాయని ఆలయ పూజరులు తెలిపారు. అలాగే జగదేవపూర్ లో మల్లన్న ఆలయంలో ఎడ్లబండ్ల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. దౌలాపూర్, ఇటిక్యాల, చాట్లపల్లి, మునిగడప, తిమ్మాపూర్, పీర్లపల్లి తదితర గ్రామాల్లోని శివాలయాల్లో ఘనంగా శివరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టి శివనామస్మరణలతో భక్తి పరవశంలో ఉన్నారు.

# డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను సందర్శించిన కలెక్టర్


## -పోలింగ్ సామాగ్రి పంపిణీ తీరు పరిశీలన






**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాలతో కూడిన కరీంనగర్ శాసన మండలి ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాల ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను నిజామాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం సందర్శించారు. నిజామాబాద్ డివిజన్ కు సంబంధించి నిజామాబాద్ ఆర్డీఓ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయగా, పీఓ, ఏపీఓ, ఓపీఓ లతో కూడిన బృందాలన్నీ హాజరయ్యాయా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. బ్యాలెట్ పద్ధతి ద్వారా పోలింగ్ ప్రక్రియను జరిపించాల్సిన తీరు గురించి, వెంట తీసుకెళ్లాల్సిన బ్యాలెట్ పత్రాలు, పోలింగ్ సామాగ్రి గురించి ప్రయోగాత్మకంగా వివరిస్తున్న తీరును గమనించారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన ఆర్టీసీ బస్సులను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి పీ.ఎస్ లకు తీసుకెళ్తున్న సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తేవాలని సూచించారు. కాగా, జిల్లాలో 81 పోలింగ్ కేంద్రాలలో గురువారం ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ఓటింగ్ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు నిజామాబాద్, ఆర్మూర్ ఆర్డీఓ కార్యాలయాలతో పాటు బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణల్లో బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేసి ఎన్నికల సిబ్బందికి పోలింగ్ సామాగ్రి అందించామని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి సిబ్బంది తమకు కేటాయించిన వాహనాలలో నేరుగా పోలింగ్ స్టేషన్లకు చేరుకుని పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేసుకుంటారని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ కొనసాగేలా అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఉంటుందని, స్ట్రైకింగ్ ఫోర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తాయని తెలిపారు. ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉన్న పోలింగ్ కేంద్రాలకు పీ.ఓ, ఏపీ.ఓ, ఇద్దరు ఓపీఓలతో పాటు అదనపు సిబ్బందిని నియమించామని కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్న వారు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఇతర అధికారులు ఉన్నారు.



## పబ్బ మహేష్ గుప్తకు 46వజన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీస్ చైర్మన్ కిరణ్ మై ఎండి రాకేష్.!!



**అక్షర విజేత, శివంపేట.**

శివంపేట మండల ఆపద్బాంధవుడు సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా 46వ జన్మదిన శుభాకాంక్షలు ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీస్ చైర్మన్ కిరణ్ మై ఎండి రాకేష్ పబ్బామహేష్ గుప్తకు 46వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపి పూల బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు.

## జంగమదేవరా!హరోం హరా!...
## శివనామ స్మరణతో మార్మోగిన శైవలయాలు...



**అక్షరవిజేత మామడ:**

మండలం లోని బూరుగుపల్లి, పొన్కల్ కమల్కోట, అనంతపేట, నల్లుర్తి, రచ్చ కోట, తదితర గ్రామాల్లో ఉదయం నుండి భక్తులు విశేష సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.ప్రాచీనబూరుగుపల్లి ఆలయం లో భక్తులు కిలోమీటర్ల మేర లైను లో నిలబడి వేచిఉండి మొక్కులు తీర్చుకున్నారు. కాగా ఆలయాన్ని పార్లమెంటు సభ్యుడు గెడం.నగేష్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కాగా పొన్కల్ లోని పున: ప్రతిష్ట భవానీ శంకర ఆలయం లో భక్తి శ్రద్ధలతో అభిషేక పూజలు నిర్వహించి జాగరణ వేడుకలో భాగంగా చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.అన్ని శివాలయాల్లో భక్తులకు అసౌకర్యం కలగకుండా పోలీసు సిబ్బంది ఆద్యంతం పకడ్బందీ ఏర్పాట్లు నిర్వహించారు.



## రజక సేవా సంఘ మండలేశ్వర్ ఆలయంలో ధన్ పాల్ పూజలు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

నగరంలోని మహాలక్ష్మినగర్ లోని జర్నలిస్ట్ కాలనీలోని రజక సంఘం మండలేశ్వర్ ఆలయంలో ఎమ్మెల్యే ధన్ పాస్వర్డ్ నారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం ఎమ్మెల్యే ధన్ పాల్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ధన్ పాల్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మైలారం శ్రీనివాస్, దశరథ్, గోపి, రమణ, దేవయ్య, కృష్ణ, బాలరాజ్, నరసయ్య, రాజు మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# శివ శివ శంభో





**అక్షర విజేత, మోర్తాడ్ :**

శివ శివ శంభో హర హర మహాదేవ అంటూ భక్తి నినాదాలతో శివాలయాలు మార్మోగాయి ఎటు చూసినా భక్తిపారవశ్యమే. వేకువ జాము నుండి ప్రారంభం అయినా దర్శనాలు సాయంత్రం వరకు కూడా ఆలయాల్లోకొనసాగాయి. ఉదయం నుండే అభిషేకాలు అర్చనలతో జరిగిన ఉత్సవాలతోను కళ్యాణోత్సవాలతో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మోర్తాడ్ లోని అత్యంత మహిమాన్వితమైన శ్రీ రాజరాజేశ్వరి స్వామి ఆలయంలో మూడు రోజులుగా జరుగుతున్న త్రయార్నిక ఉత్సవాలను వేద పండితులు కన్నుల పండుగ నిర్వహిస్తున్నారు. బుధవారం వేకువ జామున మూడు గంటలకే ఆలయంలోని శివలింగానికి మహా రుద్రాభిషేకాన్ని నిర్వహించారు. వేద పండితుల వేద ఘోషల మధ్య స్వామి వారికి పంచామృతాలతో నిర్వహించిన అభిషేక కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు. బిల్వపత్రాలు మారేడు దళాలతో పాటు విశేషమైన పూలతో స్వామివారికి ప్రత్యేక అలంకారం గావించారు. అప్పటికే ఆలయానికి చేరుకున్న భక్తులు క్యూ లైన్ లో వేచి ఉండటంతో వారందరికీ దర్శనాన్ని అందజేశారు. మధ్యాహ్నం రెండు గంటల వరకు కూడా క్యూలైన్ లు కొనసాగాయి. అనంతరం ఆలయంలోనే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణ వేదికలో పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా వేదొక్తంగా నిర్వహించారు. నేత్ర పర్వంగా జరిగిన కళ్యాణోత్సవంలో అధిక సంఖ్యలో హాజరైన భక్తులతో వేద పండితులు మహా సంకల్పం చేయించి కన్యాధానంలో భాగస్వాములను చేశారు. అనంతరం సాయంత్రం ఆలయంలో జరిగిన పల్లకి సేవ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రాత్రి జరిగే రథోత్సవానికి గ్రామభివృద్ధి కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. సుదూర ప్రాంతాల నుంచి కుటుంబ సమేతంగా తరలివచ్చిన భక్తులు ఆలయ ఆవరణలోనే నివాసం ఉండి ప్రత్యేక కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు. రెండు రోజులపాటు ఆలయంలోనే ఉండి పూజలు నిర్వహించారు. మండలంలోని షట్ పల్లి ధర్మోరా వడ్యాట్ పాలెం గ్రామాలలోని శివాలయాల్లో శివరాత్రి మహోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. పాలెంలో బంగారు నందీ అవార్డు గ్రహీత శర్మ ఆధ్వర్యంలో అభిషేకం అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. అన్ని ఆలయాల్లోనూ రాత్రి జరిగే రథోత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. మహాశివరాత్రి పర్వదినాన ఉపవాస దీక్షలో వున్న భక్తులు ఆలయాల్లో నిశిరాత్రి జరిగే లింగోద్భవ దర్శనం చేసుకునేందుకు సిద్ధమవుతున్నారు. శివదీక్ష చేపట్టిన స్వాములంతా ఆలయాల్లో జరిగిన భజన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇదిలా ఉండగా అన్ని గ్రామాల్లో గురువారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీలు గ్రామాభివృద్ధి కమిటీలు ఏర్పాటు చేస్తున్నాయి. కమ్మర్ పల్లి మండలంలోని చౌటుపల్లి గ్రామంలో కోటిలింగేశ్వర ఆలయంలో రాజ్యసభ సభ్యుడు సురేష్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం వేకువ జాము వరకే వంటలు చేసి ప్రసాదాలు సిద్ధం చేస్తారు. చాలా మంది భక్తులు వేములవాడ దర్శనం కోసం తరలివెళ్లారు.



# ఆర్‌హెచ్ వైటిఎం 2025 ఘనంగా నిర్వహించిన లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న డిఆర్డిఓ శాస్త్రవేత్త బి.శ్రీనివాస్ సిద్ధల బీరప్ప, శ్రీనివాస్ రెడ్డి**



**అక్షర విజేత మహేశ్వరం**

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల్ లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మల్లాపూర్ లో ఉన్న లార్డ్స్ హై స్కూల్ లో ఆర్ వై టీ హెచ్ ఏం 2025 వార్షికోత్సవాన్ని లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ యాజమాన్యం చైర్మన్ సిద్ధల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి ప్రముఖ ఆర్ సి ఐ/ డి ఆర్ డి ఓ శాస్త్రవేత్త బి.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి పిల్లవాడు ఏకాగ్రత కోల్పోకుండా అన్ని కష్టాలను ఎదుర్కొంటూ తమ అపజయాలను మెట్లుగా మార్చుకుంటూ విజయ శిఖరాలకు చేరుకోవాలని కొన్ని ఉత్తమమైన ఉదాహరణలతో పిల్లలకు సూచించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో మల్లాపూర్ ఎక్స మాజీ కౌన్సిలర్ దండు గణేష్ , యువ నాయకుడు బొర్రా మాధవ రెడ్డి , మహేశ్వరం మీడియా కన్వీనర్ సిల్వేరి సాంబశివ పాల్గొనడం జరిగింది.

ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి దండు గణేష్ మాట్లాడుతూ లార్డ్స్ విద్యాసంస్థ 20 సంవత్సరాలలో ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులను ఉత్తమమైన భావి భారత పౌరులుగా తీర్చిదిద్దారని పొగిడారు మరియు ఈ కార్యక్రమంలో లార్డ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సిద్ధాల బీరప్ప మాట్లాడుతూ తల్లిదండ్రులకు లార్డ్స్ యాజమాన్యంపై ఉన్న అమితమైన నమ్మకం మరియు వారి ప్రోత్సాహంతో అధ్యాపక బృంద అహర్నిశల కృషి, పిల్లల పట్టుదల మా ఈ విజయానికి కారణాలు. ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ లార్డ్ స్కూల్లో విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించే విషయాల్లో ముందు ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డిన్ సతీష్ కుమార్ , మల్లాపూర్ బ్రాంచ్ ప్రిన్సిపల్ కొండలరావు , లార్డ్స్ బ్రాంచెస్ ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున జయప్రదం చేశారు.





# పరమశివుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

## శివగంగ శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో పూజలు నిర్వహించిన చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అందెల శ్రీరాములు యాదవ్



ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్,తో కలిసి స్కాలర్షిప్ చెక్కులను అందజేశారు. అనంతరం మహేశ్వరం మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ శివగంగ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి యాదయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు సుదర్శన్ యాదవ్, మాజీ సర్పంచులు సురేష్, శంకర్, రఘుపతి గౌడ్, బీజేవైఎం అధ్యక్షులు వనంపల్లి శ్రవణ్, బిజెపి సీనియర్ నాయకులు దేశ్యా నాయక్, మునావత్ దేవేందర్, చింటూ, బడంగ్పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, కందుకూరు మండల అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి, రాష్ట్ర ఎస్సీ మోర్చా నాయకులు మందపాండు మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, బిజెపి, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల బిజెపి అధ్యక్షులు యదిష్,ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జన్మదిన వేడుకలకు విశ్వేశ్వర్ రెడ్డి,హాజరై జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ పేరిట గత సంవత్సరం మహేశ్వరం మండలంలో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో అగ్రస్థానం పొందినటువంటి విద్యార్థిని విద్యార్థులకు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం



## ఏడుపాయల జాతరలో నిరంతరం వైద్యసేవలు

### మెడికల్ ఆఫీసర్స్ ప్రదీప్ రావు-హరిప్రసాద్



అక్షరవిజేత,పాపన్నపేట

ఏడుపాయల జాతరలో భక్తులకు నిరంతరం వైద్య సేవలు అందిస్తున్నట్లు హెల్త్ క్యాంప్ మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ ప్రదీప్ రావు, హరిప్రసాద్ లు తెలిపారు. జిల్లా కలెక్టర్, డియం అండ్ హెచ్ ఓ ఆధ్వర్యంలో జాతరలో హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జాతరలో 270 మంది పారా మెడికల్ సిబ్బందితో వైద్య సేవలు అందిస్తున్నట్లు వివరించారు. భక్తులు నేరుగా వైద్య కేంద్రానికి వచ్చి తమ మెడికల్ ప్రాబ్లమ్స్ ను చెప్పి వ్యాధి నివారణలకు ట్రీట్మెంట్ చేయించుకొని మందులను తీసుకెళ్తున్నారన్నారు. వైద్య శిబిరానికి భక్తులు పెద్దఎత్తున వచ్చి ప్రాథమిక చికిత్సలు చేయించుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చందర్, వైద్య సిబ్బంది నాగరాజు, శ్రీకాంత్ రెడ్డి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## పబ్బ స్వాతి మహేష్ గుప్తా పుణ్య దంపతులు ప్రత్యేక పూజలు!!

అక్షర విజేత ,శివంపేట.

శివంపేట్ మండల కేంద్రంలోని శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో ప్రతి సంవత్సరం నిర్వహించే శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈరోజు శ్రీ ఉమామహేశ్వర స్వామి వారికి ఉదయం రుద్రాభిషేకము అష్టోత్తర శతనామార్చన ఆంజనేయ స్వామి వారికి చందన మహా పూజ పార్వతి అమ్మవారికి కుంకుమార్చన మొదలవు కార్యక్రమాలు జరిగాయిఈ కార్యక్రమంలో గ్రామ రాజ పురోహితులు శాస్త్రుల వామన శర్మ ,నటరాజ శర్మ ,రాధాకృష్ణ శర్మ, సుబ్రహ్మణ్య శర్మ , ఆధ్వర్యంలో పూజలు నిర్వహించబడినాయి .ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్మాణ కర్తలు పబ్బా స్వరూపరాణి రమేష్ గుప్తా దంపతులు మరియు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా దంపతులు పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వర స్వామి భక్తులు, పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు పాల్గొన్నారు.



# కన్నుల పండుగగా.. శివగంగా ఆలయ బ్రహ్మోత్సవాలు

## భక్తుల అందరిపై శివయ్య ఆశీస్సులు ఉండాలి మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి



అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని పలు శైవ క్షేత్రాల్లో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నాయకుడు మాజీ శాసనసభ్యుడు కిచ్చన గారిలక్ష్మారెడ్డి, బడంగ్పేట్ పరిధిలోని బాలాపూర్. అల్మాస్గూడ. తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల. మాంకాల్. మహేశ్వరం పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులతో ఆలయ పాలకవర్గం సభ్యులతో పార్టీ నాయకులతో కలిసి కొద్దిసేపు ఆయన మాట్లాడారు మహేశ్వరం బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా కనుల పండుగ నిర్వహించుకోవడానికి ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా ప్రశాంతంగా జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు, ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా విచ్చేస్తున్న భక్తులకు ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రభుత్వపరంగా అన్ని సహాయ సహకారాలు అందించాలని పోలీస్ శాఖతో పాటు వివిధ శాఖల అధికారులు స్థానికంగా గ్రామపంచాయతీ అధికారులు అందుబాటులో ఉండి భక్తులకు త్రాగునీరు తదితర కనీస సదుపాయాలు అందించాలని ఆయన పిలుపునిచ్చారు,దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా స్థానికంగా దేవస్థాన కమిటీ పాలకవర్గ సభ్యులతో పాటు గ్రామ పెద్దలు ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆయన సూచించారు ఐదు రోజులపాటు కొనసాగి ఈ బ్రహ్మోత్సవాలకు స్థానికంగా ఆర్టీసీ అధికారులు కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అత్యధిక శాతం దూరప్రాంతాల వారికి రాత్రి 11 గంటల వరకు కూడా రవాణా సదుపాయాలు కల్పించడానికి తమ వంతు కృషి చేయాలని ఆయన సూచించారు బ్రహ్మోత్సవాలకు విచ్చేస్తున్న వేలాది మంది భక్తులకు స్థానికంగా ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన వైద్యులు కూడా తమ సిబ్బందితో పాటు ఆలయ పరిసరాల్లో అందుబాటులో ఉండాలని కెల్లార్ సూచించారు స్థానికంగా బ్రహ్మోత్సవాల్లో పాల్గొంటున్న మహిళలకు వృద్ధులకు ఇబ్బంది కలిగించే వారి పట్ల కూడా ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయాలని ఈ విషయంలో పోలీసులు సహకరించాలని కేఎల్ఆర్ కోరారు, ఈ కార్యక్రమంలో దేపా భాస్కర్ రెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, కాకి ఈశ్వర్ ముదిరాజ్, అడ్వకేట్ ఇజ్రాయిల్ , దేవేందర్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు,



## జూమ్ స్విమ్మింగ్ పూల్లో నీట మునిగి యువకుడి మృతి



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

ఈత నేర్చుకునేందుకు వెళ్లిన యువకుడిని స్విమ్మింగ్ పూల్ పొట్టన పెట్టుకుంది. అనుమతిలేని స్విమ్మింగ్ పూల్ లో స్విమ్మింగ్ కోచ్ లేకుండా నిర్వహకుల ఎలాంటి భద్రత ప్రమాణాలు పాటించకపోవడంతో ఈతకు దిగిన యువకుడు నీట మునిగి మృతి చెందాడు. ఈ సంఘటన బుదవారం నగరంలోని బోదన్ రోడ్డులోని సారంగపూర్ (పాత సిఆర్ పిఎఫ్ క్యాంప్) సమీపం గల జూమ్ స్విమ్మింగ్ పూల్ లో జరిగింది. నిజాం కాలనీకి చెందిన సయ్యద్ ఆశ్రఫ్ (22) అతని అన్నతో కలిసి జూమ్ స్విమ్మింగ్ పూల్ లో ఈత కోట్టేందుకు వేళ్లారు. అక్కడ స్విమ్మింగ్ కోచ్ లేకపోయిన, ఆశ్రప్ (గాలి బూడగ) ట్యూబ్ ధరించకున్న అతడిని ఈత కోట్టేందుకు అనుమతించారు. యువకుడు లోతుకు వేల్లి మునిగిపోతుండగా అక్కడ ఉన్నవారేవ్వరికి ఈత రాకపోవడంతో అతడిని కాపాడే ప్రయత్నం చేయలేకపోయారు. ఆశ్రప్ సోధరడు అక్కడే ఉండే తన కళ్ల ఎదుటే అతడు మునిగిపోతుండగా కాపాడలేకపోయారు. భాధితులు ఆరవ టౌన్ పోలీసులకు పిర్యాదు చేశారు. మజ్లీస్ పార్టి నాయకులు జిల్లా ఆసుపత్రిలోని మార్చురికి చెరుకుని భాధితుడి కుటుంబానికి న్యాయ చేయాలని, భాధ్యులపై కేసుల నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అయితే నిర్వహకులు మాత్రం పరారీలో ఉండే కేసు రాజీకోసం ప్రయత్నాలు చేయడం గమనర్హం. రెండు నెలల క్రీతం అనుమతులు లేకుండానే స్విమ్మింగ్ ఫూల్ ను ప్రారంభించిన నిర్వహకులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని దానిని సీజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు

## ఏడుపాయల్లో భక్తులను అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు





జాతరలో సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతో ఆలరించాయి. కళాబృందం జానపద పాటలు, నృత్యాలతో భక్తులను అలరించగా, కళా బృందాలు ప్రదర్శించిన జానపద పాటలు, నృత్యాలు భక్తులను ఉర్రూతలూగించాయి. ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.

అక్షరవిజేత, పాపన్నపేట

ఏడుపాయల్లో మహాశివరాత్రి బ్రహ్మహొత్సవాల్లో మొదటి రోజు బుధవారం అత్యంత వైభోవోపేతంగా జరిగిన ఏడుపాయల వనదుర్గ భవాని

